GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 94 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 09-12-2024 | పేజీలు : 3



## ట్యాంక్‌బండ్‌పై ఎయిర్ షో..

-వీక్షించిన సీఎం, మంత్రులు.

**టీ మీడియా ,డిసెంబర్8,హైదరాబాద్:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు..15 సూర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎంతో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎయిర్ షోను వీక్షించారు..

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

- బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం

**టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం.. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తిని అందరికీ వివరించాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (కే చంద్రశేఖర్ రావు) బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.. ప్రజాసమస్యలు, పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందంటూ కేసీఆర్ విమర్శలు గుప్పించారు.. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో బి ఆర్ ఎస్ ఎల్ పి సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ అయ్యారు. సోమవారం (డిసెంబర్ 09) నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలపై ప్రధానంగా చర్చించడంతోపాటు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. నిర్బంధ పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని.. అంశాలవారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ కేసీఆర్ సూచించారు. రైతుబంధు ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలన్నారు. ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని.. కాంగ్రెస్ సర్కార్ వైఖరి ఎండగడతామని కేసీఆర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి తర్వాత బీఆర్ఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తామని.. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని కేసీఆర్ తెలిపారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, థర్మల్ పవర్‌ప్లాంట్లపై న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన నివేదిక, ఫోన్‌ట్యాపింగ్ లాంటి అంశాలను చర్చకు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఏడాది పాలనలో ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమైందంటూ



బీఆర్ఎస్ నేతలు పదే పదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో సభలో ప్రభుత్వాన్ని ఏ రకంగా ఇరుకున పెట్టాలనే విషయంలో బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాల్లో, ఎలాంటి వ్యూహం అనుసరించాలి అనేదానిపై బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ మార్గదర్శనం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు.రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలని



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలన్నారు.



## రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్:**

కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు " మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్‌ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది" అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివఅద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని

## చిల్లపల్లి గ్రామానికి అరుదైన గౌరవం

**టీ మీడియా, డిసెంబర్ 8, పెద్దపల్లి బ్యూరో:**






జిల్లా చిల్లపల్లి గ్రామానికి అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ పంచాయతీ అవార్డులు 2024లో మహిళా మిత్ర పంచాయతీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి చిల్లపల్లి గ్రామం ఎంపిక అయింది.ఈ అవార్డు కింద గ్రామానికి 70 లక్షల బహుమతిని ఈనెల 11న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందిస్తారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ 9 అంశాలను పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయి పంచాయతీ వికాస్ పురస్కారాలు ప్రకటించింది.ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మంథని మండలం చల్లపల్లి గ్రామపంచాయతీకి రెండో ర్యాంకు లభించింది. దీనితో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామం అవార్డును గెలుచుకోవడంలో గ్రామానికి చెందిన మహిళల శ్రమ ఎంతో ఉందని చెప్పవచ్చు.గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడానికి ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే సమావేశాలలో విధిగా అందరు పాల్గొంటూ.. వారి సూచనలు సలహాలు తీసుకుంటూ.. సమిష్టి నిర్ణయాలు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.అధికారులు ప్రతి సమావేశంలో అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం కిరాణం కుట్టు మిషన్ సెంటర్ బ్యూటీ పార్లర్ మెడికల్ మొదలగు వ్యాపారాలలో మహిళలు రాణిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.ఈ గ్రామంలో 33 మహిళా సంఘాలు నిర్వహించబడుతున్నవి మహిళలు వీటిలో డబ్బును పొదుపు చేసుకుంటూ తమ అవసరాల నిమిత్తం లోన్లు తీసుకొని వ్యాపారాలు, వ్యవసాయం, డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసుకుంటూ వారి కాళ్ళపై నిలబడుతున్నారు.

# ఏడాదిలోనే రికార్డులు సృష్టించాం

- సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో :**

ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ ప్రజలకు ఓపెన్ లెటర్ రిలీజ్ చేశారు. తెలంగాణలో మీ సొంత ప్రభుత్వం ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నేను కొన్ని విషయాలు పంచుకోవాలనుకుంటున్నా అని అందులో పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ ఎక్స్ వేదికగా చేసిన ఈ ట్వీట్‌ను తెలంగాణ సీఎంవో రీ ట్వీట్ చేసింది. ఇక.. సీఎం రేవంత్ పేర్కొన్న దాంట్లో ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాలు, కుల గణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలు ఇతర ప్రభుత్వాల వంటి అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరగుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌లో ప్రధానంగా మహిళా సంక్షేమం, రైతులు, హౌసింగ్, ఆర్థిక వృద్ధి, పట్టణాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, కుల గణన వంటి అంశాలున్నాయి. కాగా, మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు, ఉచిత డొమెస్టిక్ పవర్ (200 యూనిట్ల వరకు), ?500 వంట గ్యాస్ సిలిండర్ అందించినట్టు తెలిపారు.25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, ?21,000 కోట్లను నేరుగా రైతుల



ఖాతాల్లో జమ చేశామని, ఎంఎస్?పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాల్‌కు ?500 బోనస్ అందించినట్టు తెలిపారు. అంతేకాకుండా రైతులకు 24/7 ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు.నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు చేపట్టామని, దీనికి వేగవంతంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.ఒక్క ఏడాదిలో యువతకు 55,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు. ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించామని సీఎం పేర్కొన్నారు. 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు సాధించామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టామని, స్కిల్స్? విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం వంటివి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. తొమ్మిది నెలల్లో రెట్టింపు ఎఫ్‌డీఐలు తీసుకొచ్చామని, 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు కూడా 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టేందుకు దేశంలో హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చినట్టు తెలిపారు. భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్ తదుపరి దశ.. భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించనున్నట్టు తెలిపారు.

దేశపు మొట్టమొదటి సమగ్ర కుల సర్వే చేపట్టామని, తెలంగాణ పౌరుల నుంచి పెద్ద ఎత్తున సానుకూలత లభించిందని సీఎం తెలిపారు.ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా హైదరాబాద్ అవతరించబోతోందని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యం, ఉదారవాద విలువలను పునరుద్ధరించామని, డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలను తమకు అప్పగించిన తెలంగాణ ప్రజలందరికీ, వారి నమ్మకానికి మరోసారి కృతజ్ఞతలు అంటూ సీఎం రేవంత్ ట్వీట్‌లో పేర్కొన్నారు.




# వైద్య పరీక్షల పేరిట నిలువు దోపిడీ




### స్కానింగ్, డయాగ్నోస్టిక్ సెంటర్ల దందా

### మామూళ్ల మత్తులో వైద్య, ఆరోగ్యశాఖ

**టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :**

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది.మానవాళికి దేవుడిచ్చిన వరాలు అమ్మ, వైద్యుడు మాత్రమేనని, వైద్య వృత్తిని ఆదాయ వనరుగా కాకుండా సామాజిక సేవగా భావించి నిబద్ధతతో రోగులకు సేవలు అందించిన మహానుభావులు ఎందరో ఉన్నారు. వైద్యులందరూ అంకిత భావంతో పని చేయాలని వైద్యానికి వచ్చే ప్రజలను ఆదరించి వైద్య సేవలను అందించాలి. పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకే వైద్యులు ప్రయత్నిస్తారని, రోగులకు జబ్బు నయం చేస్తేనే ప్రజలకు సంతృప్తిగా ఉంటుంది. కాని నేడు కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా డాక్టర్ లు ల్యాబ్ లు పెట్టుకోని హాస్పిటల్ కి వచ్చిన ప్రజలను పీల్చిపిపి చేస్తున్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో ధనార్జనే ధ్యేయంగా డాక్టర్ లు, ల్యాబ్ లు పని చేస్తున్నాయి. డాక్టర్లు డయాగ్నొస్టిక్ సెంటర్ లతో గుమ్మక్కై దగ్గు, జ్వరం, కాలు నొప్పి, గొంతు నొప్పి, నడుము నొప్పి అని ఆస్పత్రికి వచ్చిన పేషంట్లకు అనవసరమైన టెస్టుల పేర్లతో ల్యాబ్ కి పంపుతూ పేషెంట్ల జేబులు గుల్ల చేస్తున్నారు. వైద్య పరీక్షల పేరిట ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రజలను దోచుకుంటున్నారు. చుట్టూ ఉండే గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారు చెప్పిందే రేటు అన్నట్టుగా చెల్లించాల్సి వస్తుండటంతో పట్టణ , గ్రామీణ జనం విలవిల్లాడుతున్నారు. వైద్యుడి మాటను కాదని మరో చోట పరీక్షలు చేయించుకునే ధైర్యం లేక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు పెట్టిన ఫీజును చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనంతటికీ వైద్యులు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల మధ్య జరిగే కమీషన్ల దోపిడీ వ్యవహారమే కారణమన్నది స్పష్టంగా కనిపిస్తుంది.

డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లు ప్రస్తుతం రోగులను పీల్చిపిప్పి చేసే కేంద్రాలుగా మారాయి. తమ లాభాలతో పాటు దళారులకు, రిఫరల్ వైద్యులకు ఇవ్వాల్సిన కమీషన్లను కూడా ఆస్పత్రికి వచ్చిన రోగి నుంచి వసూలు చేస్తున్నారు. దళారీ వ్యవస్థను పెంచి పోషిస్తూ రోగులకు అవసరం లేకపోయినా ఎంఆర్ఐ,

మిగతా 3లో..

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా అంబేద్కర్ భవనం

- ఇంటర్నేషనల్ వుమన్ రైట్స్ ఆర్గనైజేషన్

**టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో:**



వనపర్తి పట్టణంలోని ఐదోవార్డ్ ఇందిర కాలనీలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భవనాన్ని కాలనీ ఇంటర్నేషనల్ వుమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వారు సందర్శించారు. భవనం నిర్మించారు కాని దాని పర్యవేక్షణలో లోపాలు కారణంగా కొందరు ఆకతాయిలు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. బడుగు బలహీన వర్గాల మహానీయుని పేరు పెట్టుకున్న భవనాన్ని ఈ విధంగా చూడవలసి వస్తుందని అనుకోలేదు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలకు, సభలకు ఏర్పాటు చేసుకోవాల్సిన భవనం నిరుపయోగంగా మారిపోయింది. తక్షణమే పోలీస్ శాఖ స్పందించి అకతాయిలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేయాలని కోరారు. కాలనీ ప్రజలు ఉన్నత అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన వారిపై దాడులకు కూడా పాల్పడుతున్నారని తెలుస్తుంది. ఐదో వార్డు ఇందిరా కాలనీ యందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం చుట్టూ కంపౌండ్ వాల్ నిర్మాణం లేక నిరుపయోగంగా ఉన్న భవనం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోగలరని, 10 గుంటల భూమి స్థలంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం నిర్మించబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం జరగక పోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నావి. ప్రస్తుత సమస్యలు భవనం చుట్టూ చెత్తా చెదారాలతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడం. విష సర్పాలు భవనంలోకి ప్రవేశించి భద్రతకు ముప్పుగా ఉండడం .పందుల బెడద కారణంగా భవనం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడం. గతంలో ఈ సమస్య ను పలుమార్లు శాసన సభ్యులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదు. కాబట్టి వనపర్తి శాసనసభ్యులు తమరు ప్రత్యేక చొరవ తీసుకొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యుల తరపున కోరారు. ఈ నిర్మాణం ద్వారా భవనం పరిపాలన సక్రమంగా ఉండటమే కాకుండా, వార్డు ప్రజలకు మరింత సురక్షితంగా ఉపయోగపడుతుంది అన్నారు.

# దొడ్డు బియ్యంతో విద్యార్థులకు భోజనం

- ఏఎన్ఎం విద్యార్థులపై అసభ్యకరమైన పద జాలం
- బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం

**టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫైమన్ కమిటీ ఆదేశాల 1 నుంచి 7 గురుకుల బాట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమం మేరకు వనపర్తి శివ ప్రసాద్ వచ్చి ఉన్నారు. గత వారం రోజులుగా అన్ని గురుకుల పాఠశాలలు హాస్టల్స్ సందర్శించి సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకోవడం జరిగింది. వారి సమస్యలు రాసుకొని అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నించి సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఈ వారం రోజులుగా గురుకుల బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిర్వహించిన సందర్భంలో అనేక సమస్యలు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విద్యార్థులకు భోజనం అందియ్యక పోవడం కారంతో అన్నం పెట్టడం ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టేందుకు ఈ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమస్యలన్నీ రాసుకొని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు నిలదీయడానికి బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం బలంగా దళంగా విజృంభిస్తుంది అని వనపర్తి జిల్లా ఇన్చార్జ్, ఏర్పుల శివప్రసాద్ యాదవ్ ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏ గురుకుల పాఠశాల సందర్శించిన విద్యార్థుల సమస్యలే కనిపిస్తున్నాయి తప్ప వారు బాగున్నట్లు మాకు ఎక్కడ అనిపించలేదు దాదాపుగా ఒకటో తేదీ నుండి శనివారం మధ్యాహ్నం 12:30 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయి. సీఎం ఉమ్మడి జిల్లాలోని అనేక సమస్యలు ఉన్నాయని ప్రశ్నించారు. అదే విధంగా ప్రభుత్వంలో కీలక పదవిలో ఉండి మంత్రి పదవిలో ఉండి జూపల్లి కృష్ణారావు సొంత నియోజక వర్గంలో దొడ్డు బియ్యంతో విద్యార్థులకు భోజనం అందించడం దుర్మార్గమైన చర్య అని ప్రశ్నించారు. చిట్యాల గురుకుల పాఠశాల సందర్శించినప్పుడు మాకు విద్యార్థులు రోడ్డు మీద కూర్చొని భోజనం చేస్తుంటే నా మనసు బాధ కలిగింది . జిల్లా లోని అనేక గురుకులాలను సందర్శిస్తున్నప్పుడు వారికి డైనింగ్ హాల్ వసతి లేకపోవడం ఆర్ఓఆర్ ప్లాంట్ వాటర్ లేకపోవడం చార్జెస్ రాకపోవడం ఇవన్నీ సమస్యలు విద్యార్థులు అనుభవిస్తున్నారు. వారు మాతో చెబుతూ పెబ్బేరు మోడల్ స్కూల్లో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ , ఏఎన్ఎం, విద్యార్థులపై అసభ్యకరమైన పదజాలం వాడుతూ వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు చెప్పడంతో వెంటనే ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలి. అధికారులను వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి డిమాండ్ చేస్తుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ గురుకులాలలో అనేక మంది విద్యార్థులు పాము కాటుతో ఫుట్ పాయిజాన్లతో విద్యార్థులు చనిపోతున్నారని వారిని ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని చెప్పారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైమన్ కమిటీ ఏర్పాటు చేసి జిల్లాకు ఇన్చార్జిని పంపించారని చెప్పారు. గురుకుల పాఠశాల సందర్శిస్తుండగా మాకు మురిగిపోయిన కూరగాయలు, కుళ్ళిపోయిన టమాటలు, ఎక్స్పైర్ అయిపోయిన వంట సామాగ్రి అనేకమైనవి కనిపించాయని వారు చెప్పడం జరిగింది.

## రాష్ట్ర నాయకులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ

రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు చనిపోతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం అసలు పట్టించుకోకుండా బుద్ధారం గురుకులాల్లో అనేకమైన ఇబ్బందులు ఉన్నాయి డ్రైనేజ్ ప్రాబ్లం బాత్రూం డోర్ లేవు అనేకమైన ప్రాబ్లమ్స్ తో ఉండక అక్కడ ప్రిన్సిపాల్ విద్యార్థి నాయకుల పైన క్రిమినల్ కేసు పెడతానని బెదిరింపులకు గురి చేస్తుందని చెప్పడం జరిగింది. రాష్ట్ర సంచాలకులు టి అమరేందర్ మాట్లాడుతూ గురుకులాలలో 44 మంది విద్యార్థులు ఫుట్ పాయిజన్లతో, చనిపోయిన విద్యార్థులకు ఈ ప్రభుత్వం స్పందించడం లేదు గత ప్రభుత్వంలో 44 మంది గురుకుల కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టిన వారిని ఈ ప్రభుత్వం వెంటనే వారికి చేయడం దుర్మార్గమైన చర్య అదేవిధంగా ఈ ఫుట్ పాయిజన్ లో కేసులు నమోదు అవుతుంటే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన ఒక మంత్రి తప్పు తప్పుడు నిందలు దుర్మార్గమైన చర్య ఒకప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకుల విద్యార్థులు చనిపోయారంటే ప్రభుత్వ హత్యగానే భావించిన విద్యార్థి నాయకుడు ఈరోజు మాత్రం ఎలాంటి స్పందన లేకుండా చూస్తూ ఉంటున్నాడు ఎందుకంటే వారి బామ్మర్ది కి గురుకుల కాంట్రాక్టర్లు అందించినందుకా ఈ నిశ్శబ్దమైన వాతావరణం అని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, ఎండి నవాజ్ షరీఫ్, అఖిలేందర్, మన్సూర్, ఏ మహేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలను అవమానించిన ఎంపీ

- అధికారం మత్తులో చిన్న చూపు
- బహిరంగంగా క్షమాపణ చెప్పాలి
- బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి

**టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో శనివారం రాత్రి ఎస్సీ కాలనీలో నిద్ర చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోగా వనపర్తికి వచ్చిన మల్లు రవికి వనపర్తి చెందిన కౌన్సిలర్, మాల మహానాడు అధ్యక్షుడు కంటే నిరంజన్ అడ్డు పడి మాదిగల ఇళ్లల్లో ఎలా పడుకుంటావు అంటూ నిలదీయడంతో వెంటనే 27వ వార్డు సంపన్నుల కాలనీలో ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంటే నిరంజనయ్య అనే మాల మహానాడు అధ్యక్షుడి ఇంటిలో నిద్ర చేసి మాదిగలను అవమానించడం జరిగిందని అని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న వర్గీకరణ విషయంలో ప్రజలు ఏమనుకున్నా ప్రజా ప్రతినిధులు మాత్రం అందర్నీ సమానంగా చూడాలి కానీ తమ వర్గాన్ని ఎత్తి చూపుతూ, మిగతా వారిని అవమానించడం సరికాదు ఇది ముమ్మాటికి రాజకీయ నేరం. మాదిగలను అవమానించిన ఎంపీ , దానికి సహకరించిన ఎమ్మెల్యే బహిరంగంగా మాదిగలకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాదిగ సమాజ వర్గం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండే ఈ ప్రజా ప్రతినిధులు గెలిచిన తర్వాత చేసిన ప్రమాణాలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు వీరు రాజీనామా చేయాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి కోరారు .

# అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 8,మదనాపురం:**



దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండల కేంద్రంలోని %ూనజ% లో నూతన అంబులెన్స్ ను వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వైద్యంకోసం తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కుంటుపడిన వైద్య రంగాన్ని కాంగ్రెస్? ప్రభుత్వం ప్రక్షలిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్యారోగ్య శాఖపై ఏకంగా రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుంచి 10 లక్షల కు పెంచామని, ఆరోగ్య సబ్ సెంటర్లు, %ూనజ% లు, ఏరియా హాస్పిటల్స్ , మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలకు 500 కోట్ల రూపాయలు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని అన్నారు, త్వరలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి మరియు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 2 వేల కోట్ల రూపాయలు లతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ కు శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలియజేశారు.



# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 8, చిన్నంబావి:**

కొల్లాపూర్ నియోజక వర్గం లోని పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామనికి చెందిన బొల్లారపు పుల్లన్న యాదవ్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు ధనుంజయ్,కావ్య, ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నంబావి మండలంలోని పెద్దమారు గ్రామానికి చెందిన బగ్గారి నరసింహారెడ్డి, ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, పర్ణిక, శివ నారాయణ రెడ్డి, ల రిసెప్షన్ కు హాజరై దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమలలో బి ఆర్ ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్గోవురాజు,మాజీఎంపీపీసోమేశ్వరమ్మ, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, సుమన్గౌడ్,ఉషేన్,బాలస్వామి, ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్.. ఇద్దరు కానిస్టేబుళ్లు దుర్మరణం

**టీ మీడియా, డిసెంబర్ 8,గజ్వేల్:**



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు కానిస్టేబుళ్లు మృతిచెందారు. మృతులను పరందాములు, వెంకటేశ్‌గా గుర్తింరు. వీరిలో పరందాములు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో, వెంకటేశ్ దౌల్తాబాద్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరిద్దరు ఈసీఎల్‌లో జరుగుతున్న మారథాన్ రన్నింగ్‌లో పాల్గొనడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాగా, కానిస్టేబుళ్ల మృతిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# వాడి వేడిగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**టీ మీడియా, డిసెంబర్ 8,కర్నూల్ బ్యూరో :**



జిల్లా పరిషత్ సమావేశ హాల్లో ఆదివారం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వాడివేడిగా కొనసాగుతోంది. గ్రామీణ నీటి సరఫరా–పారిశుద్ధ్యం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, విద్యుత్తు శాఖ తదితర అంశాలపై నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం కొనసాగుతోంది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ హాజరయ్యారు. ఈ సమావేశానికి పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కురువ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, కర్నూలు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచు కురుస్తున్న వేళ...

- భూతల స్వర్గాన్ని తలపిస్తున్న లోయలు..

**టీ మీడియా ,డిసెంబర్8, కాశ్మీర్ :**



అందాలను ఎంత సేపు చూసినా తనివి తీరదు. ఆ మనోహరమైన ప్రాంతం అపారమైన కళ్లు వేసుకొని చూసేలా ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. మామూలుగానే అంత బాగుంటుంది అనుకుంటే.. అలాంటిది భారీ స్థాయిలో తెల్లని మంచు కురుస్తుంటే ఇంకెలా ఉంటుందో ఆలోచించండి. ప్రస్తుతం అక్కడ మంచు వర్షం కురుస్తుంది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో మనం కూడా ఉంటే ఎంత బాగుండు అని అనుకోనివారు ఉండరేమో కదా. ఆ చల్లని మంచును, ఆ ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ఎందుకు ఉండదు చెప్పండి..!

ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్‌లో తెల్లవారుజామున నుంచి మంచు వర్షంలా కురుస్తోంది. కాశ్మీర్‌లో ఈ రాత్రి నుంచి వాతావరణం తడిగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మైదాన ప్రాంతాల్లో వర్షాలు, కొండలపై తేలికపాటి నుంచి మోస్తరు మంచు కురుస్తోంది. జమ్మూకాశ్మీర్‌లో రాబోయే రెండు రోజులు తేలికపాటి వర్షాలతో పాటు మంచు ఇదే విధంగా కురుస్తుందని అంచనా వేశారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ మైనస్ 4.5 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడింది. ఇది అత్యంత శీతల ప్రదేశం. మరోవైపు జమ్మూకాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉష్ణోగ్రత.. మునుపటి రాత్రి మైనస్ 4.1 డిగ్రీల సెల్సియస్‌తో పోలిస్తే ప్రస్తుతం మెరుగుపడింది. ఇది ఈ సీజన్‌లోనే ఇప్పటివరకు మూడవ అత్యల్పంగా ఉంది. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలో కూడా ఇదే విధమైన రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. కాశ్మీర్ ముఖ ద్వారమైన ఖాజిగుండ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా.. దక్షిణ కాశ్మీర్‌లోని కోకెర్‌నాగ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది.



# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా, డిసెంబర్ 8, అశ్వరావుపేట:**

దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాసం రాణి వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణ నూతనంగా నియమితులైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం దమ్మపేట మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యేజారే ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించబడింది. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనవారు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరినీ సమిష్టిగా కలుపుకుపోతూ రైతులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ అధికారి నరేందర్ దమ్మపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి రాములు నాయక్ , మార్కెట్ కమిటీ సిబ్బంది, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వివాహ రిసెప్షన్‌లో మంత్రి

**టీ మీడియా,డిసెంబర్ 8, చిన్నంబావి**

మండల సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, చింతలపల్లి జగదీశ్వర్ రావు, పగిడాల శ్రీనివాస్, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మందాడి చిదంబర్ రెడ్డి, విద్యా సాగర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మదన్ లాల్

**టీ మీడియా , డిసెంబర్ 8,కారేపల్లి:**



కారేపల్లి మండలం భాగ్యనగర్ తండ కు చెందిన మాజీ జెడ్ పి టి సి వాంకోడోత్ జగన్ నాయక్ కుమారుడు సందీప్–హిమ బిందు వివాహానికి వైరా మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాణోత్ మదన్ లాల్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ బానోత్ హనుమ ను పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పరవద్దని అన్నారు.




# దళిత కుటుంబ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**టీ.మీడియా, డిసెంబర్8.చింతూరు:**

చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఆ సంఘ ప్రధాన కార్యదర్శి లాడే శ్రీనివాసరావు, దాసరి సత్యేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం మహాసభ నిమ్మలగూడెం రోడ్ నందు గల శ్రీ భాస్కర విద్యానికేతన్ స్కూల్ నందు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల నలుమూలల నుండి దాదాపు 65 మంది హాజరవడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు మెల్లెం నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా మోతుగూడెం కి చెందిన ఏసు, ప్రధాన కార్యదర్శిగా ఇంటి సుదర్శన్ కుమార్, మహిళా అధ్యక్షురాలుగా బి.వసంత, మహిళా ఉపాధ్యక్షురాలుగా బత్తుల నాగమణి, గౌరవ అధ్యక్షులుగా శ్రీ భాస్కర్ స్కూల్ నిర్వాహకులు సిహెచ్ వేణుగోపాలరావు, గుబ్బల ఆనంద్, గౌరవ సలహాదారులుగా గ్రామీణ వైద్యులు డాక్టర్ సాగర్, నక్క విజయరత్నం మరియు చదలవాడ కృపాకర్ ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మీడియా సలహాదారులుగా చదలవాడ విజయ్ కుమార్, కొడమంచిలి జీవన్ లను, కోశాధికారిగా నక్క రజనీ కుమార్, గుండెపోగు శ్రీనివాసరావు లను, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా కూనవరం మండలానికి మాచర్ల వెంకన్న బాబు, లక్ష్మీపురం ఏరియాకి సంబంధించి కట్ట వెంకటరమణ, చింతూరుకి సంబంధించి పసుపులేటి సూరి, పత్రా వెంకటేశ్వర్లు, గంటల శ్రీనివాసు, మోతుగూడెం కి చెందిన అచ్యుతరావు, ప్రేమ్ చంద్,ఏడుగురాళ్ళ పల్లి ఏరియాకి సంబంధించి పత్రా రమేష్, గంటల రమేష్, చిడుమూరు ఏరియాకి సంబంధించి కట్ట శ్రీను,జీవరత్నం లను ఏరియా కోఆర్డినేటర్లుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మెల్లెం నాగేంద్ర మాట్లాడుతూ దళిత కుటుంబ సంక్షేమ సంఘానికి నేను ఎల్లప్పుడూ విశేష సేవలు అందించడం సిద్ధంగా ఉంటానని, కమిటీ సభ్యులకు ఏ అవసరం వచ్చినా తప్పకుండా నా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తానని, మనమంతా ఒక ఐక్యతగా ఉండాలని సూచించారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కావడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, మండలంలో ఉన్న దళిత కుటుంబ సభ్యులందరినీ ఏకం చేయటానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన వసంత మాట్లాడుతూ దళిత కుటుంబ సభ్యులు అందరూ కూడా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు మీ తోటి సభ్యులను కూడా తీసుకురావాలని, మనమందరం కలసి త్వరలో వనభోజనాలు ఏర్పాటు చేసుకొని ఆ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కంతం రమేష్, మైస ఆనంద్, మాచర్ల శ్రీనివాస్,ఏడుకొండలు, మాచర్ల భాస్కర్, పసుపులేటి ముత్యాలరావు, మెల్లెం నాగార్జున, తుర్లపాటి సాగర్, సునీల్,బల్లెం వెంకటేశ్వర్లు, కట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను సన్మానించిన మాజీ వాలిబాల్ ప్లేయర్స్

**టీ మీడియా, డిశంబర్ 8,ఎండపల్లి:**




రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక అయినఏండపల్లి గ్రామానికి చెందిన పులి రూబీ రతన్,భూసారపు హానికలకు,గ్రామంలోని మాజీ వాలిబాల్ ప్లేయర్స్ విద్యార్థులకు షాల్వాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా. మాజీ ప్లేయర్స్ మాట్లాడుతూ. ఎండపల్లి గ్రామం నుండి ఎంతో మంది జాతీయా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలలో ఎన్నో విజయాలు సాధించి బంగారు పథకాలు సాధించిన ఘనత ఒక్క ఎండపల్లి గ్రామానికే వుందాన్నారు. భవిష్యత్తు లో కూడా ఇలాంటి క్రీడాకారులను ఎండపల్లి గ్రామం నుండి తయారుచేసి ఇంకా మరిన్ని అద్భుతమైన పథకాలు సాధించేలా గ్రామం తరుపున అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ సెక్రటరీ మారపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ క్రీడాకారుడు కనుకుట్ల వెంకట్ రెడ్డి,మారపల్లి శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అభి మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్,గడ్డం నంది రెడ్డి, బూరగడ్డ శ్రీనివాస్, ఇబ్రహీం,అశోక్ గౌడ్ దేవి రవీందర్,అనిల్, మొహమ్మద్ ఆఫ్సర్, మంతెన నర్సయ్య లక్ష్మణ్,నస్పూరి మల్లేశ్,దికొండ నారాయణ,సిలువెరీ రవి,రఘు పోచయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం రేకుల షెడ్డు కొరకు భూమి పూజ

**టీ మీడియా ,అమరచింత 7 ,అమరచింత:**



అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో బాటా ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర రేకుల షెడ్డు కోసం భూమి పూజ కార్యక్రమం, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ చేతుల మీదుగా జరిపించడం జరిగింది. భూమి దాత సింగంపేట మాజీ సర్పంచ్ విజయలక్ష్మి రాములు గౌడ్, రేకుల షెడ్డు దాత కటకర గోవిందు కటకర మనమ్మ ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షులు కె జి మహేందర్ రెడ్డి , అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ , సింగంపేట గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్ , బాలయ్య , వెంకటేష్ , కురుమన్న , శ్రీనివాస్ , అన్నమయ్య , పాల హనుమంత్ , రఫీ , మణి వర్ధన్ రెడ్డి , నాగేష్ , పాము రెడ్డి పల్లి మాజీ జెడ్పిటిసి వెంకటయ్య మోహన్ రెడ్డి , సింగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

